222) సామంతం

ప॥ ఎట్టు దోయవచ్చు వీని నెంతటివారికైనాను । పట్టి నీకు శరణంటే బ్రదికింతువుగాక ॥

చ॥ మాలతనమువంటిది మతిదగులుగామము । అలరి ముట్టువంటిది అంటుగ్రోధము ।
కేలి నొాదిగించునెంగిలివంటిది లోభము । వాలాయించి నెందుండైనా వచ్చును లోకులకు ॥

చ॥ చుట్టిమద్యమువంటిది చొక్కించుమోహము । వట్టిమాంసమువంటిది వయోమదము ।
పుట్టినభ్రమవంటిది పొదిగినమచ్చరము । వుట్టిపడి నోరూరించు నూరకే ప్రాణులను ॥

చ॥ గోడమఱుగువంటిది గుట్టుతోడిసంసారము । వీడనికట్టువంటిది వేడుకయాస ।
యీడనే శ్రీవేంకటేశ యేలితిని నీదాసుల । జాడదప్పనియ్యవు యీచందము జీవులది ॥